# అసఫ్‌జాహీల రాజకీయ సాంస్కృతిక చరిత్ర, తెలంగాణ సామాజిక సాంస్కృతిక చరిత్ర

1. 'అసఫ్‌జాహీ' వంశ స్థాపకుడు?

జ: **చిన్-కిలిచ్-ఖాన్ (నిజాం-ఉల్-ముల్క్)**

2. నిజాం-ఉల్-ముల్క్ దక్కన్ ప్రాంతానికి ఎక్కడ నుంచి వలస వచ్చాడు?

జ: **సమర్‌ఖండ్**

3. 'మీర్ కమ్రుద్దీన్ ఖాన్' అని ఎవరిని పిలు స్తారు? జ: **నిజాం-ఉల్-ముల్క్**

4. చిన్-కిలిచ్-ఖాన్ బిరుదులు?

జ: **నిజాం-ఉల్-ముల్క్, ఫతేజంగ్, అసఫ్‌జా**

5. నిజాం-ఉల్-ముల్క్ అనే బిరుదును 'చిన్ -కిలిచ్-ఖాన్'కు ప్రధానం చేసినవారు?

జ: **మహ్మద్ షా-ఢిల్లీ చక్రవర్తి**

6. నిజాం-ఉల్-ముల్క్ పాలనా కాలం?

జ: **1724-1748**

7. సర్దేశ్‌ముఖ్, 'చౌత్' దేన్ని సూచిస్తాయి?

జ: **సుంకాలు**

8. నాదిర్షా ఢిల్లీపై ఎప్పుడు దండెత్తాడు?

జ: **1738లో**

9. 'సికింద్రాబాద్-లష్కర్' పట్టణం ఎవరి పేరు మీద వెలిసింది? జ: **సికిందర్ జా**

10. 1798లో లార్డ్ వెల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్య సహకార పద్ధతిని అంగీకరించిన ప్రథమ స్వదేశీ రాజు?

జ: **నిజాం అలీఖాన్**

11. 1770లో రాజధానిని ఔరంగాబాద్ నుంచి హైదరాబాద్‌కు మార్చిన నిజాం?

జ: **నిజాం అలీఖాన్**

12. 'అసఫ్‌జాహీ' పతాకం ఢిల్లీ ఎర్రకోటపై ఎగరాలి, బంగాళాఖాతం 'తరంగాలు' హైద రాబాద్ నవాబు పాదాలు కడగాలి అని వ్యాఖ్యానించినవారు? జ: **కాసిం రజ్వీ**

13. ఆర్థిక సంస్కరణల భాగంలో 'హాలిసిక్కా' అనే రూపాయి నాణేన్ని హైదరాబాద్ రాజ్యంలో ప్రవేశపెట్టినవారు?

జ: **తురాబ్ అలీఖాన్ (మొదటి సాలార్‌జంగ్)**

14. హైదరాబాద్ రాజ్యంలో 'వహాబీ' ఉద్య మానికి నాయకత్వం వహించినవారు?

**జ: ముబారిజ్‌ద్దౌలా**

15. 'అసఫ్‌జాహీ వంశం'లో చివరివాడు?

**జ: మీర్ ఉస్మాన్ అలీఖాన్**

16. 'టైగర్ ఆఫ్ మైసూర్'గా పేరు గాంచిన టిప్పు సుల్తాన్ ఏ యుద్ధంలో, ఎప్పుడు మరణించారు?

**జ: నాల్గో ఆంగ్లో మైసూర్ యుద్ధం, 1799లో**

17. హైదరాబాద్ సంస్థాన సింహాసనం ముజ ఫర్‌జంగ్ అధిష్ఠించడానికి ముఖ్య కారణ మైన 'అంబూర్ యుద్ధం' ఎప్పుడు జరి గింది? **జ: క్రీ.శ. 1749లో**

18. 1798 నాటి వెల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్య సహ కార ఒప్పందాన్ని తిరస్కరించిన మైసూర్ సుల్తాన్ ?**జ: టిప్పు సుల్తాన్**

19. దక్కన్‌లో ఏ యుద్ధం 'అసఫ్‌జాహీ' వంశ స్థాపనకు దారి తీసింది?

**జ: ముబారిజ్‌ఖాన్ – చిన్‌కిలిచ్‌ఖాన్‌ల మధ్య 1724లో జరిగిన షకర్‌ఖేడ్ యుద్ధం**

20. హైదరాబాద్ రాజ్యంలో 1820లో జిల్లా వ్యవస్థను ప్రవేశపెట్టినవారు?

**జ: చార్లెస్ మెట్‌కాఫ్**

21. 'పాశ్చాత్యులు, సిక్కులకు వ్యతిరేకంగా 19వ శతాబ్దం మధ్య కాలంలో 'వహాబీ ఉద్యమాన్ని' ఎవరు ప్రారంభించారు?

**జ: సయ్యద్ అహ్మద్ బారెల్వీ**

22. మొదటి సాలార్‌జంగ్ 'తురాబ్ అలీఖాన్' ఏ నిజాం కాలంలో మొదటి ప్రధాన మంత్రిగా నియమితుడయ్యాడు?

**జ: నవాబ్ నాసిరుద్దౌలా (4వ నిజాం) 1853లో**

23. 'అబిడ్స్ (హైదరాబాద్) లోని సెయింట్ జార్జి చర్చి ఎప్పుడు నిర్మించారు?

**జ: 1865లో**

24. 'ఫ్రేజర్ రోల్' ఏ నిజాం కాలంలో బ్రిటిష్ రెసిడెంట్‌గా వచ్చాడు? **జ: నాసీరుద్దౌలా**

25. రస్సెల్స్ బ్రిగేడ్ అనే కొత్త సైన్యదళం ఏ నిజాం కాలంలో వచ్చింది?

**జ: సికిందర్ జా (మూడో నిజాం)**

26. 'మహకామా-ఇ-సాదర్' అంటే?

**జ: హైకోర్టు**

27. 'మజ్లీస్-ఇ-మురఫా' అంటే?

**జ: సుప్రీంకోర్టు**

28. నిజాం రాజ్యంలో 'నేరస్థులను శిక్షించే కోర్టులను' ఎలా పిలిచేవారు?

**జ: ఫౌజ్‌దారీ అదాలత్**

29. 'మజ్లీస్-ఇ-మల్ గుజరీ' విధి?

**జ: తాలూక్‌దార్ల(జిల్లా కలెక్టర్లు)పై పర్యవేక్షణ**

30. పాశ్చాత్య విద్యా పద్ధతిలో 'దారుల్- ఉలుమ్ ఉన్నత పాఠశాల' హైదరాబాద్ రాజ్యంలో ఎప్పుడు ఏర్పడింది?

**జ: 1855లో**

31. సాంకేతిక నిపుణులను రూపొందించడానికి హైదరాబాద్ రాజ్యంలో 'స్కూల్- ఆఫ్- ఇంజనీరింగ్' ఏ సంవత్సరంలో ప్రారం భించారు? **జ: 1870లో**

32. 1873లో 'మద్రసా-ఇ-అలియా' ఉన్నత పాఠశాల ఎవరి కోసం స్థాపించారు?

**జ: రాజ ప్రతినిధుల పిల్లల కోసం**

33. హైదరాబాద్ రాజ్యంలో 'మద్రసా-ఇ- అజ్జియా' అనే ఉన్నత పాఠశాలను 1878 లో ఎవరి కోసం ఏర్పాటు చేశారు?

**జ: రాజ వంశీయుల పిల్లల కోసం**

34. హైదరాబాద్ రాజ్యంలో 'సిటీ హైస్కూల్', 'చాదర్‌ఘాట్ హైస్కూల్' (ఉన్నత పాఠశా లలు) ఏ సంవత్సరాల్లో ప్రారంభించారు?

**జ: 1870లో సిటీ హైస్కూల్, 1872లో చాదర్‌ఘాట్ హైస్కూల్**

35. హైదరాబాద్‌లో 'నిజాం కళాశాల' ఏ సంవ త్సరంలో స్థాపించారు? **జ: 1887లో**

36. హైదరాబాద్ రాజ్యంలో వివిధ కోర్టుల పని పర్యవేక్షణ కోసం 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ జ్యుడీషియరీ' ఎవరు ప్రవేశపెట్టారు?

**జ: తురాబ్ అలీఖాన్ (మొదటి సాలార్‌జంగ్)**

37. హైదరాబాద్ రాజ్యాన్ని 14 జిల్లాలుగా విభజించారు. జిల్లా అధిపతిని ఏమని పిలి చేవారు?

**జ: అవల్‌తాలూక్‌దార్ (జిల్లా కలెక్టర్)**

38. న్యాయ పరిపాలనా విభాగంలో ప్రధాన న్యాయమూర్తిని' ఏమని పిలిచేవారు?

**జ: నాజిమ్**

39. పారశీక భాషకు బదులు 'ఉర్దూ భాషను' రాజభాషగా ఏ నిజాం కాలంలో ప్రవేశ పెట్టారు?

**జ: మీర్ మహబూబ్ అలీపాషా (ఆరో నిజాం)**

40. 1870లో 'చందారైల్వే నిర్మాణ ఉద్యమం' పరిష్కారానికి 'చందా రైల్వే కమిటీ' ఏర్పా టైంది. దాని సభ్యులు?

**జ: అఘోరనాథ్ ఛటోపాధ్యాయ, ముల్లా అబ్దుల్ ఖయ్యూమ్**

41. హైదరాబాద్ రాజ్యానికొచ్చిన మొదటి బ్రిటిష్ వైశ్రాయ్? **జ: లార్డ్ రిప్పన్**

42. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ప్రాంతం లో 'విక్టోరియా స్మారక అనాథ శరణా లయం' ఏ నిజాం నవాబు నిర్మించాడు?

**జ: మహబూబ్ అలీపాషా**

43. 'ఇత్తేహాదుల్ ముసల్మీన్' అనే మత సంస్థ ప్రథమ అధ్యక్షుడు?

జ: **బహదూర్ యార్‌జంగ్**

44. ప్రభుత్వాన్ని సమర్థంగా నడపడానికి 'క్యాబినెట్ కౌన్సిల్' (అంతరంగ సభ) ఏర్పాటు చేసిన నిజాం నవాబు?

జ: **మహబూబ్ అలీపాషా (ఆరో నిజాం)**

45. హైదరాబాద్ నగర పరిధిలో మద్యం విక్రయించే దుకాణాలను నిషేధించిన నిజాం?

జ: **అఫ్జల్ ఉద్దౌలా (ఐదో నిజాం)**

46. ఆంగ్లేయుల కోసం మంచి శిక్షణ పొందిన 'ఇంపీరియల్ ట్రూప్స్' అనే సైనిక దళాన్ని ఏర్పాటు చేసిన నిజాం?

జ: **మహబూబ్ అలీపాషా**

47. బేగంపేట(హైదరాబాద్)లో మలేరియా సూక్ష్మజీవులను 'సర్ రోనాల్డ్‌రాస్' కను గొన్న సంవత్సరం? **జ: 1897**

48. విలువైన అరబిక్-పర్షియా రాత ప్రతు లున్న 'అసఫియా రాష్ట్ర గ్రంథాలయం' (హైదరాబాద్ సిటీ సెంట్రల్ లైబ్రరీ) 1891లో ఎవరు స్థాపించారు?

జ: **మౌల్వీ సయ్యద్ హుస్సేన్ బిల్‌గ్రామి**

49. 'హైదరాబాద్-వాడి రైల్వే' మార్గం ఏ సంవత్సరంలో పూర్తైంది? **జ: 1878లో**

50. హైదరాబాద్ నగరానికి మంచినీటి సదు పాయం కోసం గండిపేట గ్రామం వద్ద 'ఉస్మాన్ సాగర్ చెరువు' 1920లో ఏ నిజాం నిర్మించాడు?

జ: **మీర్ ఉస్మాన్ అలీఖాన్**

51. 'హిమాయత్‌సాగర్' నిర్మాణం ఎప్పుడు జరిగింది? **జ: 1927లో**

52. 'హైదరాబాద్ సంస్థానం' భారతదేశంలో ఎప్పుడు విలీనమైంది?

జ: **1948, సెప్టెంబర్ 17న**

53. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో ఉన్న 'జూబ్లీ హాల్ భవనం' (ప్రస్తుత విధాన మండలి) ఏ నిజాం నిర్మించాడు?

జ: **మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1936లో**

54. సాలార్‌జంగ్-I పూర్వీకులు ఎక్కడ నుంచి భారతదేశానికి వలస వచ్చారు?

జ: **అరేబియా**

55. 1853 నుంచి 1883 వరకు దివాన్ ఆఫ్- హైదరాబాద్'(ప్రధానమంత్రి) గా పనిచేసినవారు?

జ: **మీర్ తురాబ్ అలీఖాన్ (సాలార్‌జంగ్- I)**

56. 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' గ్రంథ రచయిత?

జ: **సురవరం ప్రతాపరెడ్డి**

57. 'ముక్తార్–ఉల్–ముల్క్' అనే బిరుదు ఏ సాలార్‌జంగ్‌కు ఉంది?

జ: **మీర్‌తురాబ్ అలీఖాన్ (సాలార్‌జంగ్ -I)**

58. 1857 సిపాయిల తిరుగుబాటు ఉద్యమ కాలంలో ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించినవారు? జ: **బహదూర్ షా**

59. నిజాం రాష్ట్రంలో రాజభాష? జ: **ఉర్దూ**

60. 1857లో హైదరాబాద్ రెసిడెన్సీపై రోహిల్లాలు దాడి చేసిన కాలంలో బ్రిటిష్ రెసిడెంట్?

జ: **కర్నల్ డేవిడ్‌సన్**

61. సాలార్‌జంగ్–I ఎంతమంది నిజాంల వద్ద ప్రధానమంత్రిగా పనిచేశాడు?

జ: **ముగ్గురు**

62. 'ముల్కీ–నాన్ ముల్కీల' సమస్యకు మూల కారకుడు? జ: **సాలార్‌జంగ్- I**

63. హైదరాబాద్ రాజ్యంలో తొలి సారిగా 'సెంట్రల్ ట్రెజరీ'ని ఏర్పాటు చేసినవారు?

జ: **సాలార్‌జంగ్ - I**

64. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సాలార్‌జంగ్ మ్యూజియంలో ఉన్న ముసుగు వేసుకున్న 'రెబెక్కా' పాలరాయి శిల్పాన్ని ఎవరు సేకరించారు?

జ: **సాలార్‌జంగ్- I**

65. 'నైట్ గ్రాండ్ కమాండర్ ఆఫ్ ద స్టార్ ఆఫ్ ఇండియా' అనే బిరుదు ఎవరిది?

జ: **సాలార్‌జంగ్ -I (తురాబ్ అలీఖాన్)**

66. 'సర్ఫ్‌ఖాస్' భూములంటే?

జ: **'నిజాం' సొంత ఖర్చుల నిమిత్తం కేటాయించినవి**

67. 'దేశోద్ధారక గ్రంథమాల'ను ఎవరు స్థాపించారు?

జ: **వట్టికోట ఆళ్వార్‌స్వామి**

68. నిజాం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజకీయ సంస్కరణల కమిషన్ అధ్యక్షుడు?

జ: **అరవముద అయ్యంగార్**

69. హైదరాబాద్–చందా రైల్వే పథకానికి వ్యతిరేకంగా పోరాడినందుకు మొదట బహిష్కృతుడైన వారు?

జ: **డా. అఘోరనాథ చటోపాధ్యాయ**

70. 1905లో 'ఆంధ్ర సంవర్ధినీ నిలయం' అనే గ్రంథాలయాన్ని ఎక్కడ స్థాపించారు?

జ: **సికింద్రాబాద్‌లో**

71. 'వెట్టిచాకిరీ' అంటే?

జ: **ఎలాంటి ప్రతిఫలం పొందకుండా, నిర్బంధంగా చేయించుకునే పనులు**

72. 'రైజ్ అండ్ ఫుల్‌ఫిల్‌మెంట్ ఆఫ్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా' గ్రంథ రచయిత ఎవరు?

జ: **సర్ జాన్ మాల్కోమ్**

73. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు 'విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి' అనే ప్రచురణ సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?

జ: **1906లో**

74. హైదరాబాద్‌లో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం గ్రంథాలయాన్ని 1901లో ఎవరు స్థాపించారు?

జ: **కొమర్రాజు వెంకట లక్ష్మణరావు**

75. 1904లో 'శ్రీరాజరాజ ఆంధ్ర భాషా నిలయం' ఎక్కడ స్థాపించారు?

జ: **హనుమకొండ**

76. ఉస్మానియా విశ్వవిద్యాలయం' ఏ సంవ త్సరంలో ఏర్పాటైంది? **జ: 1918లో**

77. తెలంగాణ ప్రాంత ప్రజలను రాజకీయ జాగృతం చేయడానికి 1913లో 'మానవ తాసంఘం' (Humanitarian League) అనే సంస్థను ఎవరు నెలకొల్పారు?

జ: **రాయ్‌బాలముకుంద్**

78. తెలంగాణలో ఏర్పాటైన మొదటి గ్రంథాలయం ఏది?

జ: **శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం (1901లో)**

79. తెలంగాణ ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకురావడానికి 1921లో హైదరా బాద్‌లో 'ది నిజాం స్టేట్ సోషియల్ కాన్ఫ రెన్స్' నిర్వహించారు. దాని అధ్యక్షుడు?

జ: **మహర్షి కార్వే**

80. అరవిందుని 'ది డివైన్ లైఫ్' అనే ఆంగ్ల గ్రంథాన్ని తెలుగులో అనువదించిన వారు?

జ: **వెదిరి రామచంద్రారెడ్డి**

81. తెలంగాణలో భూ దానోద్యమానికి స్ఫూర్తి ప్రధాతగా ఎవరిని పేర్కొంటారు?

జ: **వెదిరి రామచంద్రారెడ్డి**

82. నిజాంకు వ్యతిరేకంగా రైతు ఉద్యమాన్ని నడిపి, గెరిల్లా పోరాటంలో ప్రముఖ పాత్ర వహించి, భూమి లేని పేదలకు 500 ఎకరాల సొంత భూమిని పంచిపెట్టిన త్యాగధనుడు?

జ: **రావి నారాయణరెడ్డి**

83. నిజాం వ్యతిరేక ఉద్యమంలో జైలు శిక్ష అనుభవించిన ఎవరిని తెలంగాణాలో 'సర్దార్'గా పిలుస్తారు?

జ: **జమలాపురం కేశవరావు**

84. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అంటూ నినదించినవారు?

జ: **దాశరథీ కృష్ణమాచార్యులు**